# State Visit of the President of India to Bangladesh (December 15-17, 2021)

December 17, 2021

## భారత రాష్ట్రపతి బంగ్లాదేశ్ అధికారిక పర్యటన (డిసెంబర్ 15-17, 2021)

డిసెంబర్ 17, 2021

1. బంగ్లాదేశ్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ అబ్దుల్ హమీద్ ఆహ్వానం మేరకు, బంగ్లాదేశ్ 50వ విజయ్ దివస్ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొనేందుకు, భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ 2021 డిసెంబర్ 15-17 తేదీల్లో బంగ్లాదేశ్‌లో అధికారిక పర్యటన జరిపారు.

2. రాష్ట్రపతి బంగ్లాదేశ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి అలాగే కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి తర్వాత ఆయన జరిపిన మొట్టమొదటి విదేశీ పర్యటన కూడా. రాష్ట్రపతితో కలిసి పర్యటించిన ప్రతినిధుల బృందంలో విద్యా శాఖ సహాయ మంత్రి డా. సుభాష్ సర్కార్, పార్లమెంట్ సభ్యుడు (లోక్ సభ) శ్రీ రాజ్‌దీప్ రాయ్ ఉన్నారు.

3. 1971లో విమోచన కోసం బంగ్లాదేశ్ సాగించిన పోరాట సమయంలో ఇరు దేశాల ప్రజల యొక్క ఉమ్మడి త్యాగాలకు 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పర్యటనకు చరిత్రాత్మక ప్రాధాన్యం నెలకొంది. అంతక్రితం, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2021 మార్చి 26 మరియు 27 తేదీల్లో బంగ్లాదేశ్‌లో చిరస్మరణీయ అధికారిక పర్యటన జరిపారు.

4. సవర్‌లో ఉన్న జాతీయ అమరవీరుల స్మారకం వద్ద విమోచనలో అమరులైన వారికి నివాళులు అర్పించడం ద్వారా రాష్ట్రపతి తన పర్యటనను ప్రారంభించారు. బంగబంధు స్మారక మ్యూజియంలో షేక్ ముజీబుర్ రహ్మాన్ మరియు అతని కుటుంబ సభ్యులకు కూడా ఆయన తన నివాళులు అర్పించారు.

5. డిసెంబర్ 15న, బంగ్లాదేశ్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ అబ్దుల్ హమీద్‌తో ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు, ఇందులో ఇరు పక్షాలు తమ ద్వైపాక్షిక సంబంధాల యొక్క పురోగతిని సమీక్షించాయి అలాగే ఉభయ దేశాల ప్రజల ప్రయోజనార్థం సహకారాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి గల మార్గాల గురించి చర్చించారు.

6. బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి గౌరవనీయ షేక్ హసీనా రాష్ట్రపతితో భేటీ అయ్యారు అలాగే 2021 మార్చిలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చరిత్రాత్మక బంగ్లాదేశ్ పర్యటనను గుర్తు చేసుకున్నారు. 1971 స్ఫూర్తి

యొక్క ప్రాధాన్యతను అలాగే బంగబంధు షేక్ ముజీబుర్ రహ్మాన్ వారసత్వాన్ని నాయకులు హైలైట్ చేశారు. బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డా. ఏకే అబ్దుల్ మోమెన్ కూడా రాష్ట్రపతిని కలుసుకున్నారు అలాగే ప్రస్తుత ద్వైపాక్షిక సహకారం గురించి ఆయనకు వివరించారు.

7. డిసెంబర్ 16న, ఢాకాలో విక్టరీ డే పరేడ్‌కు రాష్ట్రపతి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో భారత సాయుధ దళాలకు చెందిన 122 మంది సభ్యుల త్రివిధ దళాల కంటింజెంట్ కూడా పాల్గొంది. బంగ్లాదేశ్ 1971 విమోచన యుద్ధ సమయంలో భారత సాయుధ దళాలు చూపిన ధైర్యసాహసాలు అలాగే అత్యున్నత త్యాగాలకు గుర్తుగా, విక్టరీ డే పరేడ్‌లో బంగ్లాదేశ్ సాయుధ దళాలకు చెందిన పారాట్రూపర్లతో కలిసి, వింగ్ కమాండర్ టి. ఆషా జ్యోతిర్మయి, భారతీయ త్రివిధ దళాలకు చెందిన పతకాన్ని ఎగరేస్తూ పారా జంప్ విన్యాసాలను చేశారు.

8. సాయంత్రం, బంగ్లాదేశ్ పార్లమెంట్ సౌత్ ప్లాజా వద్ద బంగ్లాదేశ్ స్వాతంత్ర్య స్వర్ణోత్సవం మరియు ముజీబ్ బోర్షో ముగింపు సందర్భంగా బంగ్లాదేశ్ అధ్యక్షుడు, ప్రధాన మంత్రి అలాగే ఇతర ప్రముఖ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు.

9. డిసెంబర్ 17న, ఢాకాలో కొత్తగా పునరుద్ధరించబడిన శ్రీ శ్రీ రమణ కాళీ దేవాలయాన్ని రాష్ట్రపతి ప్రారంభించారు. 1971 మార్చిలో ఈ దేవాలయాన్ని పాకిస్థానీ దళాలు ధ్వంసం చేశాయి. ఈ సందర్భ స్ఫూర్తిని కొనసాగిస్తూ, భారతీయ యుద్ధ వీరులు అలాగే బంగ్లాదేశ్ ముక్తిజోద్దాస్‌లతో కూడా ఆయన సంభాషించారు. ఆయన తదనంతరం, బంగ్లాదేశ్ సమాజంలో వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ మిత్రుల సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

10. ఈ పర్యటన సందర్భంగా పలు కీలక ప్రకటనలు వెలువడ్డాయి. ఢాకాలోని విమోచనా యుద్ధ మ్యూజియంకు బంగబంధు-బాపు డిజిటల్ ఎగ్జిబిషన్‌ను బహుమానంగా ఇవ్వడం; ఢిల్లీ యూనివర్సిటీలోని బంగబంధు చైర్‌లో తొలి వ్యక్తిని ప్రకటించడం; అలాగే నూతన భారత్-బంగ్లాదేశ్ మైత్రీ ముక్తిజోద్ధ సొంతన్ స్కాలర్‌షిప్ స్కీమ్ మరో 5 ఏళ్ల పాటు పొడిగింపు ఇందులో ఉన్నాయి. 1971 కాలం నాటి మిగ్-21 ఎయిర్‌క్రాఫ్ట్ బంగ్లాదేశ్ జాతీయ మ్యూజియంకు బహుమానంగా ఇవ్వబడింది. దీనికి సంబంధించిన నమూనాను బంగ్లాదేశ్ అధ్యక్షునికి రాష్ట్రపతి అప్పగించారు.

11. బంగ్లాదేశ్‌తో భారత్ సంబంధం అనేది భారత్ యొక్క 'పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యం (నైబర్‌హుడ్ పాలసీ)'కి ప్రధాన మూల స్తంభాల్లో ఒకటిగా నిలుస్తోంది. భారత్ మరియు బంగ్లాదేశ్ వాణిజ్యం మరియు కనెక్టివిటీ, ఇంధనం మరియు విద్యుత్, జల వనరులు, సరిహద్దు నిర్వహణ, రక్షణ మరియు భద్రత,

సంస్కృతి మరియు ప్రజా సంబంధాలతో సహా విభిన్న రంగాల్లో పటిష్టమైన మరియు బహుముఖమైన ద్వైపాక్షిక సహకారాన్ని కొనసాగిస్తున్నాయి.

12. చరిత్రాత్మక 50వ విజయ్ దివస్ సందర్భాన్ని పురస్కరించుకుని భారత రాష్ట్రపతి చేపట్టిన బంగ్లాదేశ్ పర్యటన అనేది ఇరు దేశాలు ఒకరికొకరు ఇచ్చుకుంటున్న అత్యున్నత ప్రాధాన్యానికి అలాగే ఉమ్మడి విలువలు, పరస్పర విశ్వాసం మరియు అవగాహన ఆధారంగా నెలకొన్న ఈ సంబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్న తమ ఆకాంక్షకు నిదర్శనంగా నిలిచింది.

**ఢాకా**

**డిసెంబర్ 17, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.